# ధనలక్ష్మి నేరం

**అ**కస్మాత్తుగా అభిరాముడు కుబేరుడయ్యాడు. గుడిసె పీకి భవంతి లేపాడు. ఇనప్పెట్టెకొని దానినిండా బంగారం పేర్చాడు. మహారాజుకన్నా ఘనంగా బతుకుతున్నాడు.

కారణం ఏమై ఉంటుంది? మహారాజు మంత్రులతో సమాలోచన చేశాడు. నిధి దొరికిందా? పరుసవేది సంపాదించాడా? పెద్ద ఎత్తున దార్లు కట్టాడా? కారణం ఏదైనా విచారించాల్సిన బాధ్యత రాజుమీద ఉన్నది. మహారాజు అకస్మాత్తుగా తన ఇంటికి రావటం చూసి అభిరాముడు ఆనందించాలో, ఆశ్చర్యంతో, భయపడాలో తేల్చుకోలేక ఉక్కిరిబిక్కిరి అయ్యాడు.

"నీ ఇనప్పెట్టె తీసి చూపించు" అన్నాడు రాజు.

అభిరాముడు తీసి చూపించాడు.

లోపల బంగారం మొహర్లున్నాయి.

అన్నీ రాజుగారి టంకసాలలో గుద్దినవే!

"ఇది దొంగ సొమ్ము" అన్నాడు రాజు.

"కాదు మహారాజా! లక్ష్మీ కటాక్షం! ఏడాది పూజచేసి, ఆమె అనుగ్రహం సంపాదించాను."

"అయితే చోరీ నేరం లక్ష్మీదేవిది. ఆమెను పట్టి ఇచ్చే శక్తి నీకున్నది గదా! అందాకా నువ్వు జైల్లో ఉండు" అన్నాడు మహారాజు.

***ముద్రణ : యువ, నవంబర్ 1976***